ఓం శ్రీ కేదారేశ్వరస్వామినే నమః – వస్త్రయుగ్మం సమర్పయామి.

(ప్రత్తిని పెద్దబొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండువైపులా పసుపులో అద్ది ఉంచుకొన్నదాన్ని వస్త్రం అంటారు)

(వస్త్రార్థం అక్షతాన్ / పుష్పాన్ సమర్పయామి)

యజ్ఞోపవీతం:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై యజ్ఞోపవీతమును ఉంచవలెను)

ఋక్: తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ పురుషం జాత మగ్రతః।
తేన దేవా అయజన్త సాధ్యా ఋషయశ్చయే॥

శ్లో॥ స్వర్ణయజ్ఞోపవీతం చ కాంచనం చోత్తరీయకం।
రుద్రాక్షమాలయా యుక్తం దదామి స్వీకురు ప్రభో॥

ఓం శ్రీ కేదారేశ్వరస్వామినే నమః-యజ్ఞోపవీతం సమర్పయామి.

(ఇదియును ప్రత్తితో చేయవచ్చును. ప్రత్తిని తీసుకొని పసుపుచేత్తో బొటన వ్రేలు, మధ్య వ్రేళ్ళతో మధ్య మధ్య నలుపుతూ పొడవుగాచేసి, కుంకుమ అద్దవలెను.)

(యజ్ఞోపవీతార్థం అక్షతాన్ / పుష్పాణి సమర్పయామి)

ఉపవీతం:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై ఉపవీతమును ఉంచవలెను)

శ్లో॥ శివాయ నమస్తేస్తు త్రాహిమాం భవసాగరాత్।
బ్రహ్మసూత్రంచోత్తరీయం గృహాణ పురుషోత్తమ॥

ఓం శ్రీ కేదారేశ్వరస్వామినే నమః - ఉపవీతం సమర్పయామి.

(ఉపవీతార్థం అక్షతాన్ / పుష్పాణి సమర్పయామి)

గంధం:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవునిపై గంధమును ఉంచవలెను)

ఋక్: తస్మాద్యజ్ఞాత్ సర్వహుతః సంభృతం పృషదాజ్యమ్।
పశూంగ్స్తాగ్ంశ్చక్రే వాయవ్యాన్ ఆరణ్యాన్ గ్రామ్యాశ్చయే॥

శ్లో॥ గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్।
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తా మి హోపహ్వయేశ్రియమ్॥

శ్లో॥ సమస్త గంధ ద్రవ్యాణాం దేవత్వమసి జన్మభూః।
భక్త్యా సమర్పితం ప్రీత్యా మధుగంధాది గృహ్యతాం॥
ఓం శ్రీ కేదారేశ్వరస్వామినే నమః - గంధాన్ సమర్పయామి.

అక్షతా: (ఈ క్రింది మంత్రమును చెప్పి దేవునిపై అక్షతలు చల్లవలెను)

ఋక్: ఆయనేతే పరాయణే దూర్వారోహంతు పుష్పిణీః।
హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే॥

శ్లో॥ అక్షతోసి స్వభావేన భక్తానా మక్షతం పదం।
దదాసి నాథ మద్దత్తై రక్షతైః ప్రీయతాం భవాన్॥
ఓం శ్రీ కేదారేశ్వరస్వామినే నమః - అక్షతాన్ సమర్పయామి.

ఆభరణం:

ఋక్: తస్మా ద్యజ్ఞాత్ సర్వహుతః ఋచః సామాని జజ్ఞిరే।
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ యజుస్తస్మా దజాయత॥
ఓం శ్రీ కేదారేశ్వరస్వామినే నమః - ఆభరణం సమర్పయామి.
(ఆభరణార్థం అక్షతాన్/పుష్పాణ్ సమర్పయామి)

చామరం:

శీతవాయు ప్రదే చైవ దేహేచ సుఖదే పరే।
కమలే గృహ్యతాం చే మే వ్యజన శ్వేత చామరే॥
ఓం శ్రీ కేదారేశ్వరస్వామినే నమః
- వ్యజన శ్వేతచామరాభ్యాం వీచయామి.

పుష్పం: (ఈ క్రింది మంత్రములను చెపుతూ దేవుని పుష్పములతో పూజచేయవలెను)

ఋక్: తస్మా దశ్వా అజాయన్త యే కే చోభయాదతః।
గావో హ జజ్ఞిరే తస్మాత్ తస్మా జ్జాతా అజావయః॥

శ్లో॥ కల్పవృక్ష ప్రసూనైస్త్వం పూర్వైరభ్యర్చితస్సురైః।
కుంకుమై పార్థివై రేభి రిదానీ మర్చితాం మయా॥

ఓం శ్రీ కేదారేశ్వరస్వామినే నమః – పుష్పాణిం పూజయామి.

తతః ఇంద్రాది లోకపాలకపూజాం కుర్యాత్ (చివరి పేజీలు చూడుడు)

శివస్య దక్షిణేభాగే బ్రహ్మణే నమః ఉత్తరభాగే విష్ణవే నమః
మధ్యే కేదారేశ్వరాయ నమః॥

అథాంగపూజా

ఓం మహేశ్వరాయ నమః – పాదౌ పూజయామి.
ఓం ఈశ్వరాయ నమః – గుల్ఫౌ పూజయామి
ఓం కామరూపాయ నమః – జంఘే పూజయామి.
ఓం కాశీక్షేత్రాయ నమః – జానునీ పూజయామి.
ఓం త్రిపురాంతకాయ నమః – గుహ్యం పూజయామి.
ఓం భవాయ నమః – కటిం పూజయామి.
ఓం గంగాధరాయ నమః – నాభిం పూజయామి.
ఓం మహాదేవాయ నమః – ఉదరం పూజయామి.
ఓం పశుపతయే నమః – హృదయం పూజయామి.
ఓం పినాకినే నమః – హస్తాన్ పూజయామి.
ఓం శివాయ నమః – బాహూన్ పూజయామి.

ఓం శితికంఠాయ నమః – కంఠం పూజయామి.
ఓం విరూపాక్షాయ నమః – ముఖం పూజయామి.
ఓం పార్వతీపతయే నమః – వక్త్రం పూజయామి.
ఓం రుద్రాయ నమః – నాసికాం పూజయామి.
ఓం త్రినేత్రాయ నమః – నేత్రే పూజయామి.
ఓం భద్రాయ నమః – లలాటం పూజయామి.
ఓం శర్వాయ నమః – శిరః పూజయామి.
ఓం చంద్రమౌళయే నమః – మౌళిం పూజయామి.
ఓం పశుపతయే నమః – సర్వాంగాని పూజయామి.

అథ శ్రీ కేదారేశ్వరస్వామి అష్టోత్తర శతనామావళి

ఓం శివాయ నమః
ఓం మహేశ్వరాయ నమః
ఓం శంభవే నమః
ఓం పినాకినే నమః
ఓం శశిశేఖరాయ నమః
ఓం వామదేవాయ నమః
ఓం విరూపాక్షాయ నమః
ఓం కపర్దినే నమః
ఓం నీల లోహితాయ నమః
ఓం శంకరాయ నమః 10

ఓం శూలపాణియే నమః
ఓం ఖట్వాంగినే నమః
ఓం విష్ణువల్లభాయ నమః
ఓం శిపివిష్టాయ నమః
ఓం అంబికానాథాయ నమః
ఓం శ్రీకంఠాయ నమః
ఓం భక్తవత్సలాయ నమః
ఓం భవాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం త్రిలోకేశాయ నమః 20

ఓం శితికంఠాయ నమః
ఓం శివ ప్రియాయ నమః
ఓం ఉగ్రాయ నమః
ఓం కపాలినే నమః
ఓం కామారయే నమః
ఓం అంధకాసురసూదనాయ నమః
ఓం గంగాధరాయ నమః
ఓం లలాటాక్షాయ నమః
ఓం కాలకాలాయ నమః
ఓం కృపానిధయే నమః 30
ఓం భీమాయ నమః
ఓం పరశుహస్తాయ నమః
ఓం మృగపాణయే నమః
ఓం జటాధరాయ నమః
ఓం కైలాసవాసినే నమః
ఓం కవచినే నమః
ఓం కఠోరాయ నమః
ఓం త్రిపురాంతకాయ నమః
ఓం వృషాంకాయ నమః
ఓం వృషభారూఢాయ నమః40
ఓం భస్మోద్ధూళిత విగ్రహాయ నమః
ఓం సామప్రియాయ నమః
ఓం సర్వమయాయ నమః
ఓం త్రయీమూర్తయే నమః
ఓం అనీశ్వరాయ నమః
ఓం సర్వజ్ఞాయ నమః
ఓం పరమాత్మనే నమః
ఓం సోమసూర్యాగ్నిలోచనాయ నమః
ఓం హవిషే నమః
ఓం యజ్ఞమయాయ నమః 50
ఓం సోమాయ నమః
ఓం పంచవక్త్రాయ నమః
ఓం సదాశివాయ నమః
ఓం విశ్వేశ్వరాయ నమః
ఓం వీరభద్రాయ నమః
ఓం గణనాథాయ నమః
ఓం ప్రజాపతయే నమః

ఓం హిరణ్యరేతసే నమః
ఓం దుర్ధర్షాయ నమః
ఓం గిరీశాయ నమః 60
ఓం అనఘాయ నమః
ఓం భుజంగభూషణాయ నమః
ఓం భర్గాయ నమః
ఓం గిరిధన్వినే నమః
ఓం గిరిప్రియాయ నమః
ఓం కృత్తివాససే నమః
ఓం పురారాతయే నమః
ఓం భగవతే నమః
ఓం ప్రమథాధిపాయ నమః 70
ఓం మృత్యుంజయాయ నమః
ఓం సూక్ష్మతనవే నమః
ఓం జగద్వ్యాపినే నమః
ఓం జగద్గురవే నమః
ఓం వ్యోమకేశాయ నమః
ఓం మహాసేనజనకాయ నమః
ఓం చారువిక్రమాయ నమః

ఓం రుద్రాయ నమః
ఓం భూతపతయే నమః
ఓం స్థాణవే నమః 80
ఓం అహిర్బుధ్న్యాయ నమః
ఓం దిగంబరాయ నమః
ఓం అష్టమూర్తయే నమః
ఓం అనేకాత్మనే నమః
ఓం సాత్త్వికాయ నమః
ఓం శుద్ధవిగ్రహాయ నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం ఖండపరశవే నమః
ఓం అజాయ నమః
ఓం పాశవిమోచకాయ నమః
ఓం మృడాయ నమః 91
ఓం పశుపతయే నమః
ఓం దేవాయ నమః
ఓం మహాదేవాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం హరయే నమః
ఓం పూషదంతభిదే నమః

ఓం అవ్యగ్రాయ నమః

ఓం దక్షాధ్వరహరాయ నమః

ఓం హరాయ నమః 100

ఓం భగనేత్రభిదే నమః

ఓం అవ్యక్తాయ నమః

ఓం సహస్రాక్షయ నమః

ఓం సహస్రపాదే నమః

ఓం అపవర్గప్రదాయ నమః

ఓం అనంతాయ నమః

ఓం తారకాయ నమః

ఓం గిరీశాయ నమః

ఓం పరమేశ్వరాయ నమః

శ్రీకేదారేశ్వరస్వామి అష్టోత్తర శతనామస్తోత్రం సంపూర్ణమ్

ఓం శ్రీ కేదారేశ్వరస్వామినే నమః

– నానావిధపరిమళపుష్పాణి పూజయామి.

అథః సూత్రగంధిపూజ:

(పిమ్మట 21 ముళ్లతో తయారుచేసుకున్న తోరమును తీసికొని స్వామి వద్ద వుంచి ఈ క్రింది మంత్రములు చదువుచూ పూజింపవలెను)

ఓం శివాయ నమః – ప్రథమ గ్రంథిం పూజయామి

ఓం శాంతాయ నమః – ద్వితీయ గ్రంథిం పూజయామి

ఓం మహాదేవాయ నమః – తృతీయ గ్రంధిం పూజయామి

ఓం వృషభధ్వజాయ నమః – చతుర్థ గ్రంథిం పూజయామి

ఓం గౌరీశాయ నమః – పంచమ గ్రంథిం పూజయామి

ఓం రుద్రాయ నమః – షష్టమ గ్రంథిం పూజాయమి

ఓం పశుపతయే నమః – సప్తమ గ్రంథిం పూజయామి

ఓం భీమాయ నమః – అష్టమ గ్రంథిం పూజయామి

ఓం త్ర్యంబకాయ నమః – నవమ గ్రంథిం పూజయామి

ఓం నీలలోహితాయ నమః - దశమ గ్రంథిం పూజయామి
ఓం హరాయ నమః - ఏకాదశ గ్రంథిం పూజయామి
ఓం స్మరహరాయ నమః - ద్వాదశ గ్రంథిం పూజయామి
ఓం భర్గాయ నమః -త్రయోదశ గ్రంథిం పూజయామి
ఓం స్వయంభువే నమః - చతుర్దశ గ్రంథిం పూజయామి
ఓం శర్వాయ నమః -పంచదశ గ్రంథిం పూజయామి.
ఓం సదాశివాయ నమః - షోడశ గ్రంథిం పూజయామి.
ఓం ఈశ్వరాయ నమః - సప్తదశ గ్రంథిం పూజయామి.
ఓం ఉగ్రాయ నమః -అష్టాదశ గ్రంథిం పూజయామి.
ఓం శ్రీకంఠాయ నమః -ఏకోనవింశతి గ్రంథిం పూజయామి.
ఓం నీలకంఠాయ నమః - వింశతి గ్రంథిం పూజయామి.
ఓం మృత్యుంజయాయ నమః - ఏకవింశతి గ్రంథిం పూజయామి.
ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః
- నానావిధ పరిమళ పుష్పాణి పూజయామి.

ధూపమ్:

ఋక్: యత్పురుషం వ్యదధుః కతిధా వ్యకల్పయన్।
ముఖం కిమస్య కౌబాహూ కావూరూ పాదావుచ్యేతే॥

శ్లో॥ దశాంగ ధూప ముఖ్యంచ హ్యంగార వినివేశితం।
ధూపం సుగంధై రుత్పన్నం త్వాం ప్రీణయతు శంకర॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః - ధూపమాఘ్రాపయామి.

దీపమ్:

ఋక్: బ్రాహ్మణో௨స్య ముఖమాసీత్ బాహూ రాజన్యః కృతః।
ఊరూ తదస్య యద్వైశ్యః పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥

శ్లో॥ సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియమ్।
దీపం గృహాణ దేవేశ త్రైలోక్య తిమిరాపహమ్॥

శ్లో॥ ఘృతాక్తవర్తిసంయుక్తం వహ్నినా యోజితంప్రియం
గృహాణమంగళందీపం గౌరీనాథా నమోస్తుతే॥
యోగినాం హృదయే నైవజ్ఞానదీపాం కురోహ్యసి।
బాహ్యదీపో మయాదత్తః గృహ్యతాం భక్తగౌరవాత్॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః - దీపం దర్శయామి.
ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః
- ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

నైవేద్యమ్:

ఋక్: చంద్రమా మనసో జాతః చక్షోః సూర్యో అజాయత।
ముఖాదింద్ర శ్చాగ్నిశ్చ ప్రాణాద్వాయు రజాయత॥

శ్లో॥ సుగంధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్।
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్॥

శ్లో॥ త్రైలోక్యమపి నైవేద్యం న తే తృప్తిస్తథా బహిః।
నైవేద్యం భక్తవాత్సల్యాత్ గృహ్యతాం త్ర్యంబకంత్వయా॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః - నైవేద్యం సమర్పయామి.

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్

(అనుచు నైవేద్య పదార్థములపై అరచేతి నుండి నీరు పడునట్లు చిలుకరించవలెను)

సత్యంత్వర్తేన పరిషించామి (అనుచు నైవేద్య పదార్థముల పాత్రల చుట్టును నీరు పడునట్లు త్రిప్పవలెను) (రాత్రిపూట ఈ మంత్రము – ఋతం త్వా సత్యేన పరిషించామి అని చెప్పవలెను) అమృతమస్తు అమృతోపస్తరణమసి॥

రాజాన్నం సూప సంయుక్తం శాకచోష్య సమన్వితం।
ఘృతభక్ష్య సమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతాం॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః

– (యధాభాగం గుడం, కదళీఫలం, నారికేళం)

షడ్రసోపేత నైవేద్యం సమర్పయామి.

(కుడిచేతితో స్వామికి ఆపోశనము వేసినట్లు భావించి ఆయనకు చూపిస్తూ అ నీరు పళ్ళెములో వదలవలెను)

ఓం ప్రాణాయ స్వాహా – ఓం అపానాయ స్వాహా –
ఓం వ్యానాయ స్వాహా – ఓం ఉదానాయ స్వాహా –
ఓం సమానాయ స్వాహా – ఓం బ్రహ్మణే స్వాహా ।

(కుడిచేతితో స్వామికి చూపాలి)

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (భోజనము నడుమ నీరు ఇచ్చినట్లు–నీళ్ళు విడిచి పెట్టాలి) అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి. (నీరు స్వామికి చూపి పళ్ళెములో విడువ వలెను) హస్తౌ

ప్రక్షాళయామి (చేతులు కడుగుట) – పాదౌ ప్రక్షాళయామి (కాళ్లు కడుగుట) – శుద్ధ ఆచమనీయం సమర్పయామి (పళ్లెములో నీళ్ళు విడిచి పెట్టాలి)

తాంబూలం:(ఈ క్రింది మంత్రమును చెప్పి దేవునివద్ద తాంబూలమును ఉంచవలెను)

ఋక్: నాభ్యా ఆసీ దంతరిక్షమ్ శీర్ష్ణో ద్యౌః స్సమవర్తత।
పద్భ్యాం భూమిర్దిశః శ్రోత్రాత్ తథా లోకాగ్ం అకల్పయన్॥

శ్లో॥ పూగీఫలైః సకర్పూరం నాగవల్లీ దళైర్యుతమ్।
ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥

శ్లో॥ నిత్యానందస్వరూపస్త్వం యోగిహృత్కమలే స్థితః।
గృహాణభక్త్యా మద్దత్తం తాంబూలం ప్రతిగృహ్యతాం॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః – తాంబూలం సమర్పయామి.

నీరాజనం :

ఋక్: వేదాహ మేతం పురుషం మహాన్తమ్ ఆదిత్య వర్ణం తమసస్తు పారే । సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామానికృత్వాఽ భివదన్ యదాస్తే॥

శ్లో॥ కర్పూరం చంద్రసంకాశం జ్యోతిస్సూర్యమివోదితం।
భక్త్యా దాస్యామి కర్పూర నీరాజన మిదం శివ॥
సామ్రాజం చ విరాజం చ అభిశ్రీర్యాచనో గృహే।
లక్ష్మీ రాష్ట్రస్యయా ముఖేతయా మాసగ్ం స్సృజామసి॥

సంతత శ్రీరస్తు, సర్వమంగళాని భవంతు, నిత్య శ్రీరస్తు, నిత్యమంగళాని భవంతు. – ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః

– కర్పూర ఆనంద నీరాజనం సమర్పయామి.

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః – కర్పూర ఆనంద నీరాజనా నంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

మంత్రపుష్పం:

ఋక్: ఓం ధాతా పురస్తాద్యముదాజహార।
శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః
తమేవం విద్వా నమృత ఇహ భవతి।
నాన్యః పన్థా ఆయనాయ విద్యతే॥

శ్లో॥ పున్నాగ నీలోత్పల కుందజాతీ మందారమల్లీ కరవీరపంకజైః
పుష్పాంజలిం బిల్వదళైస్తులస్యా
మృత్యుంజయాంఘ్రౌ వినివేశయామి॥

(ఇక్కడ మంత్రపుష్పమును చెప్పవలెను)

01. ఓం సద్యోజాతం ప్రపద్యామి సద్యోజాతాయ వై నమోనమః
భవే భవేనాతి భవే భవస్వమాం భవోద్భవాయ నమః

02. ఓం వామదేవాయ నమో జ్యేష్ఠాయ నమః శ్రేష్ఠాయ నమో రుద్రాయ। నమః కాలాయ నమః కలవికరణాయ। నమో బలవికరణాయ నమో బలాయ । నమో బలప్రమథనాయ నమః సర్వ భూతదమనాయ । నమో మనోన్మనాయ నమః

03. ఓం అఘోరేభ్యోథఘోరేభ్యో ఘోరఘోరతరేభ్యః
సర్వేభ్య స్సర్వ శర్వేభ్యో నమస్తే అస్తు రుద్రరూపేభ్యః.

04. ఓం తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి
తన్నోరుద్రః ప్రచోదయాత్.
05.ఓం కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి।
తన్నో దుర్గిః ప్రచోదయాత్।
06. ఓం ఈశాన స్సర్వవిద్యానా మీశ్వర స్సర్వభూతానాం
బ్రహ్మోధిపతిర్బ్రహ్మణోధిపతిర్బ్రహ్మ శివోమే అస్తు సదాశివోం.
07. ఓం నమో హిరణ్యభాహవే హిరణ్యవర్ణాయ హిరణ్యరూపాయ హిరణ్యపతయే – బికాపతయే ఉమాపతయే
పశుపతయే నమో నమః
08. యో వేదాదౌ స్వరఃప్రోక్తా, వేదాంతే చ ప్రతిష్ఠితః,
తస్య ప్రకృతి లీనస్య యః పరస్స మహేశ్వరః
09. ఓం నమస్తే అస్తు భగవాన్ విశ్వేశ్వరాయ మహాదేవాయ త్ర్యంబకాయ । త్రిపురాంతకాయ త్రికాగ్నికాలాయ కాలాగ్ని రుద్రాయ నీలకంఠాయ । మృత్యుంజయాయ సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీ మన్మహాదేవాయ నమః
10. శ్రద్ధయా సిక్తయా భక్త్యాహార్ద్రప్రేమ్ణా సమర్పితః।
మంత్రపుష్పాంజలిశ్చాయం కృపయా ప్రతిగృహ్యతామ్॥
ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః –
– వేదోక్త దివ్య సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి.

ప్రదక్షిణ నమస్కారం -

శ్లో॥ భూతేశ భువనాధీశ సర్వదేవాదిపూజిత।
ప్రదక్షిణం కరోమి త్వాం వ్రతం మే సఫలం కురు॥

శ్లో॥ యాని కానిచ పాపాని జన్మాంతరకృతాని చ,
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే,
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః,
త్రాహిమాం కృపయా దేవ శరణాగతవత్సల,
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ,
తస్మా త్కారుణ్యభావేన రక్ష రక్ష జనార్దన,
ప్రదక్షిణం కరిష్యామి సర్వభ్రమనివారణం।
సంసారసాగరాన్మాం త్వముద్ధరస్వ మహాప్రభో॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః
- ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి,

నమస్కారం:

నమస్తే దేవ దేవేశ నమస్తే ధరణీధర।
నమస్తే సర్వనాగేంద్ర నమస్తే పురుషోత్తమ॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః - నమస్కారాన్ సమర్పయామి

సూత్రగ్రహణం:

శ్లో॥ కేదార దేవదేవేశ భగవ న్నంబికాపతే।
ఏకవింశ ద్దినేతస్మిన్ సూత్రం గృహ్ణామ్యహం ప్రభో॥

ఓం కేదారేశ్వర స్వామినే నమః - సూత్రగ్రహణం కరిష్యామి.

దోరనమస్కారం:

శ్లో॥ హరః శంభో మహాదేవ విశ్వేశామర వల్లభ।
శివ శంకర సర్వాత్మన్ నీలకంఠ నమోస్తుతే॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః

– దోర నమస్కారం సమర్పయామి

దోర బంధనం:

శ్లో॥ ఆయుశ్చ విద్యాంచ తథా సుఖం చ
సౌభాగ్యవృద్ధిం కురు దేవ దేవ।
సంసార ఘోరాంబునిధౌ నిమగ్నం మాం రక్ష కేదార నమో నమస్తే

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః – దోరబంధనం కరిష్యామి.

(అని స్వామిని స్మరించి తోరమును దక్షిణ హస్తమున (కుడిచేతికి) కట్టుకొనవలెను)

వాయనదానం:

శ్లో॥ కేదారః ప్రతిగృహ్ణాతు కేదారో వైదదాతి చ।
కేదారస్తారకోభాభ్యాం కేదారాయ నమో నమః॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః – వాయనదానం కరిష్యామి.

ప్రతిమాదానం:

శ్లో॥ కేదారః ప్రతిమాం యస్మాద్రాజ్యం సౌభాగ్యవర్ధినీ।
తస్మాదస్యాః ప్రదానేన మాస్తు శ్రీరచంచలా॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః – ప్రతిమాదానం కరిష్యామి.

Kiron Type Institute

ప్రార్థన:

శ్లో॥ అభీష్టసిద్ధిం కరు మే శివావ్యయ మహేశ్వర।
భక్తానాం వరదానార్థం మూర్తీకృత కళేబర॥

ఓం కేదారేశ్వర స్వామినే నమః
- ప్రార్థనా నమస్కారాం సమర్పయామి.

పునరర్ఘ్యం

అర్ఘ్యం గృహాణ హేరంబ సర్వభద్ర ప్రదాయక ।
గన్ధపుష్పాక్షతైర్యుక్తం పాత్రస్థం పాపనాశన ॥
ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః - పునరర్ఘ్యం సమర్పయామి.

ఫలం:

శ్లో॥ ఇదం ఫలం మయా దేవ స్థాపితం పురతస్తవ,
తేన మే సఫలా వాప్తి ర్భవే జ్జన్మని జన్మని.

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః -సర్వం పరమేశ్వరార్పణమస్తు.

పునఃపూజ:

(ఈ క్రింది మంత్రమును చెపుతూ అక్షతలు దేవునిపై ఉంచవలెను)

శ్రీ కేదారేశ్వర స్వామినే నమః పునః పూజాంచ కరిష్యే।
ఛత్రమాచ్ఛాదయామి, చామరేణ వీజయామి, దర్పణం దర్శయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి, ఆందోళికం నారోహయామి, అశ్వానారోహయామి, గజానారోహయామి, సమస్త రాజోపచార, దేవోపచార, శక్త్యుపచార, భక్త్యుపచార, మంత్రోపచార, సర్వోపచార పూజాం సమర్పయామి.

పూజాసమర్పణమ్:

(ఈ క్రింది మంత్రములను చదువుతూ నమస్కారము చేయవలెను)

యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వన్దే తమచ్యుతమ్॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తు తే॥

(ఈ క్రింది మంత్రమును చెపుతూ అక్షతలు నీటితో కలిపి పళ్ళెములో విడువవలెను)

అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజయా చ భగవాన్ సర్వాత్మకః - ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః - సుప్రీతస్సుప్రసన్నో వరదో భవతు। సమస్త సన్మంగళాని భవంతుః

(ఉద్ధరిణితో నీటిని స్వామికి చూపిస్తూ ఈ క్రింది మంత్రమును చదివి ఆ తీర్థమును తీసుకొనవలెను)

అకాల మృత్యుహరణమ్ సర్వవ్యాధి నివారణం।
సర్వపాపక్షయకరం శ్రీవిష్ణు పాదోదకం పావనం శుభమ్॥

అనేన చతుష్షష్ట్యుపచార పూర్వక శ్రీ కేదారేశ్వర స్వామినే నమః

సహస్ర పరమాదేవి శతమూలా శతాంకురా
సర్వగ్ం హరతుమే పాపం దూరాద్దుస్వప్న నాశనీ.

- శ్రీ కేదారేశ్వర స్వామి ప్రసాదం శిరసా గృహ్ణామి.

- - -

కేదారేశ్వర వ్రతకథ

సూతపౌరాణికుండు శౌనకాదిమహర్షులంగాంచి యిట్లనియె. ఋషి పుంగవులారా! మానవులకు సర్వసౌభాగ్యంబుల గలుగం జేయునదియు, పార్వతీదేవిచే సాంబశివుని శరీరార్థము పొందబడినదియునగు కేదారేశ్వర వ్రతంబను నొక వ్రతంబుగలదు. ఆ వ్రతవిధానంబును వివరించెద వినుండు. దీనిని బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు అందరును చేయందగు. ఈ వ్రతంబును ఇదువదియొక్క మార్లు ఆచరించు వారు సకల సంపదలనుభవించి పిదప శివసాయుజ్యమునుం బొందుదురు.

భూలోకంబునం దీశాన్యభాగంబున మెఱుపు గుంపులతో గూడియున్న శరత్కాల మేఘములంబోలుచు నిఖిలమణి విచిత్రితం బయిన శిఖరములచేతను, బలుదెరంగులైన లతావిశేషములచేతను, బహువిధంబులగు పుష్పఫలాదుల చేతను, నానావిధములైన పక్షులచేతను, మఱియు ననేకము లయిన కొండ కాలువలచేతను వ్యాప్తంబై సాలతమాల తిలక హింతాలవకుళాశోకచందన దేవదారు నారికేళామ్రపనస పూగపున్నాగ చంపకాది వృక్షములచేతను, నిదియుకాక నానాతరు విశేషములచేత భాసిల్లునట్టి యుద్యానవనములచేత బ్రకాశించుచు నిఖిల కళ్యాణప్రదంబయి శ్రేష్ఠముగల దందు షడ్గుణైశ్వర్యసంపన్నులును, మహనీయులగు యోగులచేతను,

సిద్ధ గంధర్వ కిన్నెర కింపురుషాదులచేతను సేవింపబడి, మనోహరంబయియున్న యీ పర్వత శిఖరమందు జగత్కర్త అయిన పరమేశ్వరుండు ప్రమథగణములచే బరివేష్టింపబడి భవానీసమేతుండై సకల దేవ ముని బృందములచేత నమస్కరింపబడుచుండి, ప్రసన్నుండై కూర్చుండి యొక సమయంబున చతుర్ముఖాది సురులకందరికి దర్శనమిచ్చె.
నంత సూర్యాగ్ని పవనులు నక్షత్రయుక్తుండైన నిశాకరుండును, మఱియు నింద్రాదిదేవతులును, వసిష్ఠాది మహర్షులును, రంభ మొదలగు దేవతా స్త్రీలును, బ్రాహ్మి మొదలగు సప్త మాతృకలును, సేనానియు, గణపతియును, తత్సారూప్యమును బొందయున్న నంది భృగు మొదలగు ప్రమథ గణములును, తన్ను పరివేష్టించి కొలుచుచుండ, నిట్టి భవానీవల్లభుని యత్యద్భుతంబగు సభయందు నారదుడు మొదలగు దేవగాయకు లా స్వామియనుజ్ఞ వడసి గానముచేసి రిట్టిరమణీయంబయి శ్రావ్యంబగు గానము ప్రవర్తిల్లుచుండగా ఘృతాచీ మేనకాదులు వీణాది చతుర్విధ వాద్యముల లయలతో గూడిన నృత్యమొనర్చి రప్పుడావేల్పు బానిసెలలోపల మిగుల సొగసుకత్తెయగు రంభ నిఖిల సురబృందముల యొక్క యుల్లములు రంజిల్లునటుల వికటనాట్య మొనరించె.

ఆ సమయంబున భృంగిరిట యను భక్తవరుండాస్వామి సన్నిధియందు తత్ప్రతికరంబగు వికటనాట్యము జేయగా నా

పార్వతి కైలాసాధిపతియొక్క పూర్వభాగమునందు వుండెను. అప్పుడు నిఖిలదేవతలకు మిక్కుటమైన హాసము జనించె. నట్టి యాశ్చర్యకరంబగు హాసమువలన నప్పుడా పర్వతగుహాలు నిండునటుల గొప్ప కలకల ధ్వని గలిగె. నిట్లు హాసము విస్తరిల్లుచుండ సర్వేశ్వరుండగు శంకరుండా భృంగిరిటినింజూచి నీచేత మిగుల హర్షప్రవర్ధకంబైన నాట్యము జేయబడెనని సెలవిచ్చి ముదంబంది యాభక్తునియందనుగ్రహించె. నంతట నా భృంగిరిటికి శివానుగ్రహంబు గలుగుటంజేసి యతండు ప్రీతుండైన కవి విబుధులచేత గౌరవింపబడి సమాహితచిత్తుడై వినయముతో గూడి యాపార్వతీదేవిని వదలి యీశ్వరునికి మాత్రము ప్రదక్షిణమొనర్చి నాస్వామికి వందన మాచరించె. నపుడు ఆ పూజ్యురాలగు మృడానియు చిఱునవ్వుతో కూడినదై తన భర్తయగు నప్పరమేశ్వరు వీక్షించి యోస్వామి!

యీ భృంగిరిటి నన్ను విడిచి మీకుమాత్రము ప్రదక్షిణం బాచరించుటకు గారణం బేమి? విన వేడుకైయున్నది యానతీయమే యని వేడగా నా శశిశేఖరుండు ఓ ప్రియురాలా! చెప్పెద వినుము.

పరమార్థవిదులగు యోగులకు నీవలనం బ్రయోజనంబు లేమిం జేసి నన్ను నమస్కరించిరని సెలవివ్వగా నాపరమేశ్వరి మిగుల ప్రీడను బొంది యా భర్తయందున్న తనశక్తి నాకర్షించగా నాస్వామి త్వగస్థివిశిష్టమాత్రావయవుండాయె. నంతట నా

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute

దేవియు సారహీను రాలయి వికటులారాయెను. పిదప నాదేవి కోపించి దేవతలచేత నూరడింప బడినదై కైలాసమును వదిలి తపం బొనరించుటకు బహువిధంబులగు సింహశరభశార్దూల గజమృగాదుల చేత సేవింపబడియు నిత్యవైరం బుడిగియున్న పన్నగ గరుడాది సకల జంతుబులచే సబిదంబగు నానావిధ వృక్షలతా గుల్మాది భూయిష్ఠంబై ఋషిశ్రేష్ఠసేవితంబై సర్వాభీష్టప్రదంబై యొప్పుచున్న గౌతమాశ్రమమును బ్రవేశించె నంత నా గౌతముండు వన్యంబులయి హోమయోగ్యంబులగు సమిత్కుశఫలాదులను సంగ్రహించుకొని వనమునుండి వచ్చునెడ తన యాశ్రమ భాగమున వెలుగుచున్న ప్రకాశమునుజూచి ఋష్యాశ్రమంబగునిది మిగుల శోభిల్లుచున్నయది యని విస్మయంబంది తత్కారణంబు జింతించుచు తన యాశ్రమమును ప్రవేశించి తామర రేకులవంటి కన్నులుగలిగి యలంకృతురాలైయున్న యామహేశ్వరిం గనుంగొని యోపూజ్యురాలవైన భగవతీ! నీవిచ్చటి కేతెంచుటకు గల గారణంబేమి యనియడుగ నద్దేవియు నాజడధారికి దన విషాదకారణమును వచించి నమస్కరింపుచు నోయి మునీశ్వరుడా! యే వ్రతము యోగినమ్మతంబైనది. యేవ్రతానుష్ఠానముచేత శంకరధేహార్థము నాకు ఘటించు చున్నది. యట్టి వ్రతముపదేశింపు మనగా నామహర్షి సకలశాస్త్రపురాణావలోకనంబాచరించి యీప్సితార్థ ప్రదంబగు

శ్రీమత్కేరనామకంబైన యుత్తమవ్రతము నాచరింపుమనీ యుపదేశింపగా నంత నాదేవియు నావ్రతానుష్ఠానక్రమం బానతీయవే యనివేడగా నిట్లని చెప్పందొడంగె.

భాద్రపదశుక్లాష్టమియందు శుద్ధమనస్కురాలవై మంగళ కరంబులగు నేకవింశతి తంతువులచేత హస్తమునందు ప్రతిసరమును ధరించి యాదినమందు వుపవాసమొనరించి మరునాడు బ్రాహ్మణ భోజనము జేయించి అదిమొదలు అమావాస్యవరకు నీవ్రతము నిట్లుసలుపుచు ప్రతిదినము నందును, శ్రీమత్కేదార దేవునారాధింపవలయు. మఱియు శుద్ధంబగు నొక్కప్రదేశంబున ధాన్యరాశినింటియందు పూర్ణకుంభ మునిచి యిరువది యొక్క సూత్రములచేతజుట్టి పట్టు పుట్టములచేత గప్పియుండు నవరత్నములనుగాని, శక్తికొలది సువర్ణమునుగాని యునిచి గంధపుష్పాక్షతలచేత నర్చించి యిరువదియొకరైన బ్రాహ్మణులను బిలుపించి పాదప్రక్షాళనాదికృత్యంబు లాచరించి కూర్చుండనియోగించి యచ్చట నాకేదారదేవుని ప్రతిష్ఠింపంజేసి చందనాగురు కస్తూరికుంకుమాదులను శ్రీగ్రంధమును నానావిధ పుష్పములను తాంబూలమును వస్త్రములను నిచ్చి నివేదన మొనరించి యధా శాస్త్రముగ ధూపదీపాదులచేత బూజించి యేకవింశతి సంఖ్యాకంబులైన యపూపములను షడ్రసోపేతంబులైన చోష్యలేహ్యాదులను కదళీపనసామ్రాదిఫలములను నైవేద్యముజేసి

తాంబూలములోసంగి చక్కగా స్తోత్రముజేసి బ్రాహ్మణులకు యథాశక్తి దక్షిణలిచ్చి వ్రతమును లెస్సగానునుష్ఠించి ఈశ్వరునకు మనస్సంతుష్టి జేసినయెడల ప్రీతుండై యావృషభధ్వజుండు సంతుష్టాంతరంగుడై యచ్చటికి దేవగణంబులతోడం జని స్వశరీరార్థము నీకిచ్చెదనని యివ్వగా నప్పార్వతి యుప్పొంగి శంకరదేహార్థమును బొంది లోకానుగ్రహము జేయదలంచి భర్తయగు నీశ్వరునితో నీవ్రతము నాచరించువారలకు సఖలాభీష్టసిద్ధి గులుగునటుల యనుగ్రహించితిరేని యెల్లవారు నాచరింతురనగా నట్లగాకయని నంగీకరించి సుర సంఘములతోగూడ నచ్చ నంతర్హితుండయ్యె.

మఱికొంతకాలంబునకు శివభక్తియుక్తుండగు చిత్రాంగదుడను గంధర్వుండు నందికేశ్వరునివలన నావ్రతచర్యాక్రమం బెఱింగి మనుష్య లోకమునకుంజని వారలకు ఉపదేశింపవలయునను నిచ్ఛగలవాడై యుజ్జయినీ పట్టణమును పొంది వజ్రదంతుడను రాజునకు ఉపదేశింప నతండు ఆవ్రతమును కల్పోక్త ప్రకారంబుగ నాచరించి సార్వ భౌముండాయె.

మఱికొంత కాలమునకు కాపట్టణంబునను్న వైశ్యునకు బుణ్యవతి యనియు, భాగ్యవతియనియు నిద్దరుకొమార్తెలు గలిగిరి. వారిద్దరును తండ్రియొద్దకుంబోయి కేదారవ్రత మాచరించు నట్లాజ్ఞయొసంగుమని వేడగా నేను మిగుల రిక్తుండను దానికి వలయుసామాగ్రి లేమింజేసి యీసంకల్పంబు

మానుండనగా, ఓతండ్రీ! నీయనుజ్ఞ మాకు పరమ ధనంబుగానే నాజ్ఞయొసంగుమని సెలవుబుచ్చుకొని యొక వటవృక్ష మూలంబున గూర్చుండి ప్రతిసరము గట్టికొని యథావిధిగా బూజింప వారల భక్తికిమెచ్చి యీశ్వరు డప్పుడు వలయు సామగ్రినియిచ్చెను. అంతట వారలు చక్కగా వ్రతము నాచరించుటవలన నమ్మహాదేవుండు ప్రీతుండై యక్కన్యల కాయురారోగ్యైశ్వర్యములను దివ్యరూపంబు నొసంగి యంతర్ధాతుండయ్యె. పిమ్మట నావ్రత మాహాత్మ్యము వలన నుజ్జయినీ పట్టణ మేలుచున్న రాజు పుణ్యవతియను నొక కన్యను, చోళ భూపాలుడు భాగ్యవతియను కన్యను పాణిగ్రహణ మొనరించి రందువలన నావైశ్యుండు ధనసమృద్ధుండై సామ్రాజ్య సంపదలను బుత్రులను బొంది సుఖంబుగనుండునంత, వారిలో రెండవదియైన భాగ్యవతియనునది యైశ్వర్య మదమోహితురాలై కొంతకాలమునకు నావ్రతమును విడిచెను.

అందువలన భాగ్యహీనురాలై పుత్రునితోగూడ పెనిమిటిచేత వెడలనంపబడి యడవిదిరిగి సంచారఖిన్నురాలై యొక బోయవానియిల్లు జేరి యచ్చటం పుత్రుంజూచి యోపుత్రుడా! నాయక్క యగుబుణ్యవతిని యుజ్జయినీ పట్టణపురాజు వివాహమైయున్నవాడు, నీవచ్చటికింజని దానింజూచి ధనము దీసుకొని శీఘ్రముగరమ్మనగా నతండాపట్టణమునకుబోయి, పెదతల్లితో తనతల్లియొక్క దుస్సహంబగు కష్టమును దెలుపగా

సౌపుణ్యవతియు నతనిచేతికి విస్తారముగ ధనమునిచ్చె. నంత యంతండా ధనము దీసుకొనివచ్చునెడల మార్గంబున నదృశ్యరూపుండైన యద్దేవునివలన నాధనం బపహరింపబడగా నతండు మరల నచట కేతెంచి యావృత్తాంతము విన్నవించ మఱికొంతధనము సంగ్రహించు కొనిరాగా నాధనమునుగూడ హరించగా దూయమానామానసుండై నిలువంబడియున్నవానితో నీశ్వరుండదృశ్యుండై యోచిన్నవాడా! వ్రత భ్రష్టులకు నీ ధనంబు గ్రహింప నలవిగాదని చెప్పగా నావాక్యమువిని విస్మయంబంది యాచిన్నవాడు మరల పూర్వమువలె నచటికింజని ఈశ్వరోక్తంబగు వృత్తాంతమును దెలుపగా నాబుణ్యవతి యాలోచించి పుత్రునిచేత వ్రతంబొనరింపచేసి తన చెల్లెలు వ్రత మాచరించునటుల జెప్పవలయునని ద్రవ్యము లొసంగింపగా నతండు బయటువెడలి వచ్చునెడ మార్గంబున నప్రయత్నముగ పూర్వము గొనిపోయిన ధనమంతయు స్వవశమైనందున సంతసించి సర్వము గ్రహించుకొని కాంచీపట్టణమును బ్రవేశించు సమయంబున చతురంగ బలములతోడ తనతండ్రి యెదుర్కొనివచ్చి వెంటబెట్టుకొని పట్టణంబునకుంజనియె.

నంతట తల్లితండ్రులతో గూడి సుఖంబు లనుభవింపు చుండెను. పిమ్మట తల్లియగు పుణ్యవతియును తండ్రియగు చోళరాజును, అదిమొదలు ఈవ్రతము నాచరించుచు అవిచ్ఛిన్నంబగు నిఖిలసంపద లనుభవింపు చుండిరి. గాన నెవ్వరైనను

యథోక్త ప్రకారము నీవ్రతమాహాత్మ్యమును భక్తియుక్తులై వినిన జదివిన నట్టివార లందరును శ్రీమహాదేవుని యనుగ్రహమువలన ననంతంబులగు నాయురారోగ్య యశములను బొంది సుఖంబు లనుభవించి శివసాయుజ్యమును బొందుదురని గౌతమ మహర్షిచే జెప్పంబడెనని సూతుండు శౌనకాదులకు జెప్పిన యట్లు శ్రీవ్యాసబట్టారకుండు స్కాందపురాణమునందభివర్ణించె ననుట.

--- కేదారేశ్వర వ్రతకథ సంపూర్ణము ---

ఉద్వాసన: (ఈ క్రింది మంత్రమును చెపుతూ 3 సార్లు దేవుని కదపవలెను)

ఋక్:వికిరిద విలోహిత నమస్తే అస్తు భగవః
యాస్తే సహస్రగ్ం హేతయోన్య మస్మన్నివ పస్తుతాః
ఋక్:యజ్ఞేన యజ్ఞ మయయజంతదేవాః తాని ధర్మాణి ప్రథమాన్యాసన్।
తే హ నాకం మహిమాన స్సచంతే
యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః॥

శ్లో॥ గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థాన జగదీశ్వర।
భక్తాభీష్ట సమృద్ధ్యర్థం పునరాగమనాయ చ॥

ఓం శ్రీ కేదారేశ్వర స్వామినే నమః -

యథాస్థానం ప్రవేశయామి॥ శోభనార్థం పునరాగమనాయచ॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

॥ఆచమ్య॥ ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా, ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమః, ఓం మధుసూదనాయ నమః, ఓం త్రివిక్రమాయ నమః , ఓం వామనాయ నమః, ఓం శ్రీధరాయ నమః, ఓం హృషికేశాయ నమః, ఓం పద్మనాభాయ నమః, ఓం దామోదరాయ నమః, ఓం సంకర్షణాయ నమః, ఓం వాసుదేవాయ నమః, ఓం ప్రద్యుమ్నాయ నమః, ఓం అనిరుద్ధాయ నమః, ఓం పురుషోత్తమాయ నమః, ఓం అధోక్షజాయ నమః, ఓం నారసింహాయ నమః ఓం అచ్యుతాయ నమః, ఓం జనార్దనాయ నమః,ఓం ఉపేంద్రాయ నమః, ఓం హరయే నమః , ఓం శ్రీకృష్ణాయ నమః, ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః.

ఓం సహ నావవతు। సహ నౌ భునక్తు।
సహ వీర్యం కరవావహై।
తేజస్వినావధాతమస్తు। మా విద్విషావహై॥
ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే॥
ఓం శాంతిః శాంతిః శాంతిః।
అస్మిన్ గ్రామే,అస్మిన్ దేశే సర్వేజనాః సుఖినో భవంతు।
సమస్త సన్మంగళాని భవంతు.

క్షమా ప్రార్థన

విసర్గ బిందు మాత్రాణి పదపాదాక్షరాణి చ। న్యూనాని చాతిరిక్తాని క్షమస్వ పరమేశ్వర॥ అపరాధ సహస్రాణి క్రియంతే ఽహర్నిశం మయా। తాని సర్వాణి మే దేవ క్షమస్వ పురుషోత్తమ॥

మధ్యే, మధ్యే మంత్ర తంత్ర స్వర వర్ణ ధ్యాన నియమ న్యూనాతిరిక్త లోప దోష ప్రాయశ్చిత్తార్థం అచ్యుతానంత గోవింద నామత్రయ మహామంత్ర జపం కరిష్యే ॥ ఓం అచ్యుతాయ నమః । ఓం అనంతాయ నమః । ఓం గోవిందాయ నమః

విష్ణుర్ విష్ణుర్ విష్ణుహుః ।

శ్లో॥ కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాఽఽత్మనా వా ప్రకృతేఃస్వభావాత్
కరోమి యద్యత్ సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి॥

// సర్వం శ్రీపరమేశ్వర చరణారవిందార్పణమస్తు //

– × – × –

తతః ఇంద్రాద్యష్ట దిక్పాలక పూజా

01. (తూర్పు) "ఓం ఇంద్రంవో విశ్వతస్పరి హవామహే జనేభ్యః
ఆస్మాకమస్తు కేవలః"

సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం **ఇంద్రం** దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

02. (ఆగ్నేయం) "ఓం అగ్నిం దూతం వృణీమహే హోతారం విశ్వవేదసం। అస్యయజ్ఞస్య సుక్రతుం"॥

సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం **అగ్నిం** దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

03. (దక్షిణం) "ఓం యమాయ సోమగ్ం సునుత యమాయ జుహుతాహవిః।
యమగ్ం హయజ్ఞో గచ్ఛ త్యగ్నిదూతో అరంకృతః"॥

సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం **యమం** దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

04. (నైఋతి) "ఓం మోషుణః పరాపరా నిర్ ఋతి ర్దుర్హణా। వధీత్ పదీష్టతృష్ణయా సహ"॥

సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం **నిర్ఋతిం** దిక్పాలకమావాహయామి స్థాపయామి పూజయామి.

05. (పడమర) "ఓం ఇమం మే వరుణ శ్రుధీ హవ
మద్యా చ మృడయ। త్వా మవస్యు రాచకే".
సాంగం, సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం **వరుణం** దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

06.(వాయువ్యం) "ఓం తవవాయు వృతస్పతే
త్వష్టుర్జామాత రద్భుత, ఆవాంస్యా వృణీమహే"॥
సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం **వాయుం** దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

07.(ఉత్తరం) "ఓం సోమో ధేనుగ్ం సోమో అర్వంత
మాశుగ్ం సోమో వీరం కర్మణ్యం దదాతు।
సాదన్యం విదథ్యగ్ం సభేయం పితు శ్రవణం
యో దదాశదస్మై"॥
సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం **కుబేరం** దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

08. (ఈశాన్యం)"ఓం తమీశానం జగతస్తస్థుషస్పతిం
ధియం జిన్వమనసే హూమహే వయం।
పూషానో యథా వేదసామ
సద్వృధే రక్షితా పాయు రదబ్ధ స్స్వస్తయే".

 సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం **ఈశానం** దిక్పాలకమావాహయామి స్థాపయామి పూజయామి.

ఓం ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాభ్యో నమః – ధ్యాయామి, ధ్యానం సమర్పయామి. – ఆవాహయామి, ఆసనం సమర్ప యామి. – పాదయోః పాద్యం సమర్పయామి. హస్తయోః అర్ఘ్యం సమర్పయామి. ముఖే ఆచమనీయం సమర్పయామి. – ఔపచారిక స్నానం సమర్పయామి. స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి. – వస్త్ర యుగ్మం సమర్పయామి. యజ్ఞోపవీతం సమర్పయామి. దివ్యశ్రీ చందనం సమర్పయామి. గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి.

పుష్పైః పూజయామి:

ఓం శ్రీ ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాభ్యో నమః – పుష్పైః పూజయామి. – ఓం శ్రీ ఇంద్ర దేవాయ నమః – ఓం శ్రీ అగ్ని దేవాయ నమః – ఓం శ్రీ యమ దేవాయ నమః – ఓం శ్రీ నిర్‌ఋతి దేవాయ నమః – ఓం శ్రీ వరుణ దేవాయ నమః – ఓం శ్రీ వాయు దేవాయ నమః – ఓం శ్రీ కుబేర దేవాయ నమః – ఓం శ్రీ ఈశాన దేవాయ నమః – ఇతి నానావిధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి. – ధూపార్థం అక్షతాన్ సమర్పయామి, – దీపార్థం అక్షతాన్ సమర్పయామి.

– ధూప దీపానతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

నైవేద్యమ్:

ఓం శ్రీ ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాభ్యో నమః

– నైవేద్యం సమర్పయామి.

(ఒక పుష్పంతో నైవేద్య పదార్థాల మీద నీరు ప్రోక్షిస్తూ)

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్ (అనుచు నైవేద్య పదార్థములపై అరచేతి నుండి నీరు పడునట్లు చిలుకరించవలెను) సత్యంత్వర్తేన పరిషించామి (అనుచు నైవేద్య పదార్థముల పాత్రల చుట్టును నీరు పడునట్లు త్రిప్పవలెను). (రాత్రిపూట ఈ మంత్రము – ~~ఋతం త్వా సత్యేన పరిషించామి~~ అని చెప్పవలెను)

అమృతమస్తు అమృతోపస్తరణమసి
రాజాన్నం సూప సంయుక్తం శాకచోష్య సమన్వితం।
ఘృతభక్ష్య సమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతాం॥

ఓం శ్రీ ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాభ్యో నమః

– యథాభాగం గుడం నైవేద్యం సమర్పయామి.

(కుడిచేతితో స్వామికి ఆపోశనము వేసినట్లు భావించి ఆయనకు చూపిస్తూ అ నీరు పళ్ళెములో వదలవలెను)

ఓం ప్రాణాయ స్వాహా – ఓం అపానాయ స్వాహా
ఓం వ్యానాయ స్వాహా – ఓం ఉదానాయ స్వాహా
ఓం సమానాయ స్వాహా – ఓం బ్రహ్మణే స్వాహా ।

(కుడిచేతితో స్వామికి చూపాలి)

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (భోజనము నడుమ నీరు ఇచ్చినట్లు - నీళ్ళు విడిచి పెట్టాలి) అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి. (నీరు స్వామికి చూపి పళ్ళెములో విడువ వలెను) - హస్తౌ ప్రక్షాళయామి (భావన -చేతులు కడుగుట) - పాదౌ ప్రక్షాళయామి (భావన - కాళ్లు కడుగుట) - శుద్ధ ఆచమనీయం సమర్పయామి (పళ్లెములో నీళ్ళు విడిచి పెట్టాలి) - తాంబూలం సమర్పయామి,

- ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూర శకలైః స్థితం। నీరాజనం మయాదత్తం గృహాణ వరదోభవ।। సమ్రాజం చ విరాజం చ అభిశ్రీర్యాచనో గృహే। లక్ష్మీ రాష్ట్రస్యయా ముఖేతయా మాసగ్ం సృజామసి।। ఓం శ్రీ ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాభ్యో నమః - ఆనందకర్పూర నీరాజనం సమర్పయామి. - నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి - ఆత్మ ప్రదక్షిణ నమస్కారమ్ సమర్పయామి, ఓం శ్రీ ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాభ్యో నమః - ఇతి దేవతా ప్రసాదం శిరసా గృహ్ణామి।।

ఉద్వాసనమ్: :(ఈ క్రింది మంత్రమును చెపుతూ దిక్పాలకులను ఆకుతో కూడ ఆవలకు జరుపవలయును).

ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి
ప్రథమాన్యాసన్।
తేహనాకం మహిమానస్సచంతే యత్ర పూర్వే
సాధ్యాస్సంతి దేవాః।।

గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థాన పరమేశ్వర।
ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం పునరాగమనాయ చ॥

ఓం శ్రీ ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాభ్యో నమః
యథాస్థానం ప్రవేశయామి॥

శోభనార్థం పునరాగమనాయచ॥

– – = – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute